క్లుప్తంగా

మంత్రిని కలిసిన భూ బాధితులు



మంత్రి హరీశ్‌రావుకు వినతిపత్రం అందిస్తున్న బాధితులు

కొండపాక(గజ్వేల్): కలెక్టరేట్ సమీకృత భవన సముదాయ భూ బాధితులు పరిహారం అందించాలని కోరారు. భూ బాధితులు సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఆరెపల్లి మహాదేవ్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నూనె కుమార్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని మంత్రి హరీశ్‌రావు నివాసంలో కలిసి వినతిపత్రం అందించారు. బాధిత కుటుంబానికి 200 గజాల ఇంటి స్థలం పట్టా సర్టిఫికెట్‌ను త్వరగా అందించాలని, పూర్తి స్థాయి పరిహారం ఇప్పించాలని కోరారు. స్పందించిన మంత్రి వెంటనే కలెక్టరుకు ఫోన్ చేసి, సమస్యను పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో మల్లికార్జున్, అశ్వద్ధామ, నాగరాజు, కరుణాకర్, యాదగిరి, జగపతి ఎల్లయ్య, బాల్‌నర్సు, రాజు తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య లేకుండా చర్యలు



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ స్వరూపరాణి

చేర్యాల(సిద్దిపేట): వేసవి దృష్ట్యా మున్సిపల్ పరిధిలో మంచి నీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ స్వరూపరాణి అన్నారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పట్టణ అభివృద్ధికి చేపట్టాల్సిన పనులు, శానిటేషన్ నిర్వహణ తదితర అంశాలపై సమీక్ష జరిపినట్లు ఇన్‌చార్జ్ కమిషనర్ గణేష్‌రెడ్డి తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, కౌన్సిలర్లు మంగోలు చంటి, ఆడెపు నరేందర్, జుబేదా ఖతూన్, తుమ్మలపల్లి లీల, ముస్త్యాల తార, పచ్చిమడ్ల సతీష్, కో–ఆప్షన్ సభ్యురాలు అంజనీదేవి, మేనేజర్ ప్రభాకర్, ఏఈ శ్రీకాంత్, జేటీ రాములు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి



ఫైలేరియా కిట్లను పంపిణీ చేస్తున్న వనిత

దుబ్బాకటౌన్: ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత అన్నారు. శనివారం పట్టణంలోని 14వ వార్డులో కౌన్సిలర్ ఆస యాదగిరితో కలిసి బోదకాలు రోగులకు నివారణ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బోదకాలు నివారణకు అందిస్తున్న ఈ కిట్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ దేవుని లలిత, ఏఎన్‌ఎంలు బాల్‌నర్సవ్వ, ప్రేమలత, ఆశ వర్కర్ సంతోష ఉన్నారు.

దుస్తులు పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): జిల్లా కేంద్రంలోని కేసీఆర్ డబుల్ బెడ్‌రూం కాలనీలో నివసిస్తున్న పేద పిల్లలకు తెలంగాణ రాష్ట్ర పెరిక కులం సంఘం అధ్యక్షులు, సిద్దిపేట ఆత్మ కమిటీ చైర్మన్ లక్కరసు ప్రభాకర్ ఆధ్వర్యంలో శనివారం దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌వర్మ, రాష్ట్ర కార్యదర్శులు పోతరాజు రమేష్‌వర్మ, ఉరువ వర్మ, యువజన విభాగం అధ్యక్షుడు ఏరువా బాలకృష్ణ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది బాధ్యతతో విధులు నిర్వర్తించాలి



అవార్డు అందజేస్తున్న ఆర్‌ఎం సుచరిత

హుస్నాబాద్: ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు బాధ్యతతో విధులు నిర్వర్తించాలని కరీంనగర్ రీజియన్ ఆర్‌ఎం ఎస్.సుచరిత అన్నారు. శనివారం పట్టణంలోని ఆర్టీసీ డిపోను సందర్శించి, డిపో ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం సెక్షన్లు, బస్టాండ్, కార్పొరేట్ ఆఫీస్, బస్టాండ్ ఆవరణలో స్టాల్స్‌ను పరిశీలించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సిబ్బందికి ఉత్తమ అవార్డులను అందించారు. 1 టీటీసీ, స్కూల్ పిల్లలకు ఇచ్చే ఉచిత బస్‌పాసులను ఒక్కొక్కరు 5 చొప్పున చేపించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఆర్‌ఎం చందర్ రావు, డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు, ఎస్టీఐ నర్సయ్య, ఏఎంఎఫ్ సామ్యూల్, కండక్టర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

వీఓఏల వినూత్న నిరసన

తమ సమస్యలను పరిష్కరించాలంటూ వీఓఏలు చేపట్టిన దీక్షలు 40రోజులు పూర్తయ్యాయి. ఒక్కోచోట ఒక్కోతీరులో వీఓఏలు నిరసన తెలుపుతున్నారు.

గజ్వేల్‌రూరల్: సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న ఐకేపీ వీఓఏలపై ప్రభుత్వం చిన్న చూపు చూడడం సరికాదని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య అన్నారు. శనివారం వీఓఏల సమ్మెకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వెంకటచారి, వీఓఏల సంఘం నాయకులు నిఖిత, రుక్మిణి, షౌకత్, బిక్షపతి, లత, రేణుక, కరుణాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

చెవిలో పువ్వుతో..

దుబ్బాక: దౌల్తాబాద్‌లో వీఓఏలు చెవిలో పువ్వుతో శనివారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో వీఓఏల సంఘం మండల అధ్యక్షుడు యాదగిరి, జిల్లా నాయకులు బాల్‌రెడ్డి, వీఓఏలు కవిత, దేవేంద్ర, అనిత, రజిత, సంగీత, షాహేన, అపర్ణ, తదితరులున్నారు.

దుబ్బాకటౌన్: మండలంలో వీఓఏలు చేపట్టిన సమ్మెకు సీఐటీయూ జిల్లా కోశాధికారి గొడ్డుబర్ల భాస్కర్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శిరీష, జమున, పద్మ, రుక్మిణి, కవిత, రాధిక, మల్లీశ్వరీ, బాబు, సత్యపాల్, రవి తదితరులు ఉన్నారు.

వంటా వార్పుతో..

మిరుదొడ్డి(దుబ్బాక): మండల కేంద్రంలో శనివారం వీఓఏలు వాంటా వార్పుతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో వీఓఏలు మహేశ్, యమున, జమున, స్వప్న, మంగమ్మ, భూపాల్, శోభ, సుమలత, ప్రియాంక, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



దౌల్తాబాద్‌లో చెవిలో పూవులతో నిరసన తెలుపుతున్న వీఓఏలు

వినతిపత్రం అందించి..

కొమురవెల్లి(సిద్దిపేట): వీఓఏల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదట ధర్నా నిర్వహించి తహసీల్దార్ లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కార్యదర్శి అంబాల బాల్‌నర్సయ్య, వీఓఏల సంఘం జిల్లా నాయకులు తలపాక కిష్టయ్య, యాదయ్య, శంకర్, రాములు, యాదగిరి నీరజ, సులోచన, వందన, శిరీష, వెంకట లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఆడి..

కొండపాక(గజ్వేల్): మండలంలోని ఐకేపీ కార్యాలయం వద్ద వీఓఏలు శనివారం మండలంలోని అంబేడ్కర్ విగ్రహం వీఓఏలు బతుకమ్మ ఆడి, బోనాలు ఊరేగించి నిరసన తెలిపారు. నిరసనలో వీఓఏల సంఘం నాయకులు డబ్బుకార్ శంకర్, కిష్టయ్య, భాగ్యశ్రీ, నాగలక్ష్మి, మండల నాయకులు అమ్ముల బాల్‌నర్సయ్య, వీఓఏలు అనిత, మహాలక్ష్మి, యాదయ్య పాల్గొన్నారు.



గజ్వేల్‌రూరల్: సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న వీఓఏలు

చెత్త రహిత పట్టణానికి సహకరించాలి



ట్రిపుల్ ఆర్ సెంటర్‌కు పాత వస్తువులను అందజేస్తున్న కాలనీ వాసులు

మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత

హుస్నాబాద్: చెత్త రహితం పట్టణంగా హుస్నాబాద్‌ను తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత అన్నారు. శనివారం పట్టణంలోని 17, 18, 20వ వార్డుల్లో పారిశుధ్య డ్రైవ్ నిర్వహించి, ట్రిపుల్ ఆర్ సెంటర్లను పరిశీలించారు. రోడ్ల చెత్తను వేయొద్దని, వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. తడి చెత్తతో ఎరువును తయారు చేసుకొని ఇండ్లల్లో పెంచుకునే మొక్కలకు వేసి కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి కమిషనర్ సాయిప్రణీత్, కౌన్సిలర్లు వల్లపు రాజు, రమేష్, వాల సుప్రజ, కో ఆప్షన్ సభ్యుడు అయూబ్, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యుడికి మంత్రి అభినందన



డాక్టర్ అరవింద్‌ను అభినందిస్తున్న మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేటజోన్: ఆఫ్రికా దేశం రువాండా యూనివర్సిటీ హెల్త్ సైన్స్ ఆధ్వర్యంలో జరిగిన దంత పరీక్షల నిర్వహణలో పాల్గొన్న సిద్దిపేట వైద్యుడు అరవింద్‌ను మంత్రి హరీశ్‌రావు అభినందించారు. స్వదేశానికి తిరిగి వచ్చిన డాక్టర్ అరవింద్ శనివారం హైదరాబాద్‌లో మంత్రి హరీశ్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా పేరును అంతర్జాతీయ స్థాయిలో నిలపడంపై అభినందించి, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు.

పేకాట స్థావరంపై దాడి

సిద్దిపేటఅర్బన్: మండలంలోని పొన్నాల శివారులో పేకాట ఆడుతున్న వారిని అరెస్టు చేసినట్లు సిద్దిపేట త్రీటౌన్ సీఐ భానుప్రకాశ్ తెలిపారు. సీఐ వివరాల ప్రకారం.. పక్కా సమాచారం మేరకు శనివారం సాయంత్రం టాస్క్‌ఫోర్స్ సీఐ రమేశ్ సిబ్బందితో కలిసి దాడి చేసి నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఒకరు తప్పించుకొని పారిపోయాడు. పట్టుబడిన వారి నుంచి రూ.21,490, ఐదు బైకులు, నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

దుబ్బాకలో బీఆర్‌ఎస్ గెలుపు ఖాయం

మిరుదొడ్డి(దుబ్బాక): రానున్న ఎన్నికల్లో దుబ్బాకలో బీఆర్‌ఎస్ జెండా ఎగరడం ఖాయమని బీఆర్‌ఎస్వీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి పాపని సురేష్‌గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. అక్బర్‌పేట–భూంపల్లి మండలం మోతె గ్రామంలో శనివారం నిర్వహించిన బీఆర్‌ఎస్వీ యువత, సోషల్ మీడియా కమిటీ ఎన్నికలో పాల్గొని మాట్లాడారు. పార్టీ బలోతానికి కమిటీలు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కాలేరు శ్రీనివాస్, మండల నాయకులు చిలుక స్వామి, బోరెం యాదయ్య, రాజిరెడ్డి, రమేష్, బాల్‌నర్సాగౌడ్, మహేందర్, దశరథం, షఫీ, రాములు, యాదగిరి, చంద్రం, నగేష్, భాస్కర్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులకు నియామక పత్రం అందించారు



నియామక పత్రాలు అందిస్తున్న సురేష్‌గౌడ్

సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు భరోసా

ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్‌రూరల్: అనారోగ్యంతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడేవారికి సీఎం ఆర్‌ఎఫ్ భరోసా అందిస్తుందని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డుకు చెందిన త్రిపురేశ్వర్ చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నాడు. ఈ సందర్భంగా అతడికి మంజూరైన రూ.60వేల చెక్కును శనివారం కౌన్సిలర్ గుంటుకు శిరీష కలిసి పట్టణంలోని సీఎం మినీ క్యాంపు కార్యాలయంలో అందజేశారు. అనంతరం ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారన్నారని కొనియాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రజిత, అత్తెల్లి శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ సయ్యద్ మథిన్, నాయకులు నర్సింగరావు, సమీర్, తోట శ్రీనివాస్ తదితరులున్నారు.



చెక్కు అందజేస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

సంక్షిప్త వార్తలు

◆ ఉచిత వైద్య శిబిరం

తొగుట(దుబ్బాక): మండలంలోని భవన నిర్మాణ రంగాల కార్మికులకు ఆదివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉచిత హెల్త్‌క్యాంపు నిర్వహిస్తున్నట్లు ప్రైవేట్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పొగాల రాజిరెడ్డి తెలిపారు. సీఎస్‌సీ హెల్త్‌కేర్ సంస్థ సహకారంతో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తారన్నారు. కేంద్ర కార్మిక శాఖ గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీతో ఉదయం 9గంటలకు హాజరుకావాలని కోరారు.

◆ మోసగించిన వ్యక్తిపై కేసు

చిన్నకోడూరు(సిద్దిపేట): నమ్మించి మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు రాజగోపాల్‌పేట ఎస్‌ఐ రాజు గౌడ్ తెలిపారు. మండలంలోని ఓబులాపూర్ సర్పంచ్ నక్కల ఐలయ్యకు చెందిన జేసీబీని గతేడాది డిసెంబర్‌లో మహారాష్ట్రలోని నాందేడ్‌కు చెందిన నగేష్ లింబాజీ జిందాలేకు రూ.7.20 లక్షలకు విక్రయించాడు. రెండు లక్షలు అడ్వాన్స్‌గా ఇచ్చి, మిగతా డబ్బులు 15 రోజుల్లో ఇచ్చి జేసీబీకి సంబంధించిన కాగితాలు తీసుకెళ్తానని, అప్పటి వరకు జేసీబీని సిద్దిపేట పట్టణంలో నడుపుకుంటానని చెప్పాడు. నమ్మిన సర్పంచ్ ఐలయ్య జేసీబీని అతనికి అప్పగించాడు. తనకు చెప్పకుండా జేసీబీని మహారాష్ట్రకు తీసుకుపోయాడని, ఫోన్ చేస్తే అందుబాటులోకి రావడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

◆ కొనుగోలు కేంద్రాల సందర్శన

చిన్నకోడూరు(సిద్దిపేట): మండలంలోని రామునిపట్ల, అనంతసాగర్, సికింద్లాపూర్, మల్లారం గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం గంగాపూర్ పీఏసీఎస్ చైర్మన్ ములుకల కనకరాజు సందర్శించారు. రైతుల, కొనుగోలు కేంద్రాల నిర్వహకుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తూకం వేసిన ధాన్యం మిల్లులకు తరలించాలని, రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఆయనతో సర్పంచ్‌లు, రైతులు పాల్గొన్నారు.

◆ యువత గ్రామ కమిటీ నియామకం

తొగుట(దుబ్బాక): బీఆర్‌ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలన పీఏసీఎస్ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణారెడ్డి కోరారు. మండలంలోని వరదరాజుపల్లిలో యువత గ్రామ కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దయాకర్, విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా రాకేష్ గౌడ్, సోషల్ మీడియా అధ్యక్షుడిగా సంతోష్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు అరుణ్ కుమార్, నాయకులు భైరయ్య, కనకయ్య, శ్రీనివాస్, సంతోష్ పాల్గొన్నారు.

◆ రాజ్యాంగాన్ని అందజేయాలి

బెజ్జంకి(సిద్దిపేట): ప్రభుత్వం ప్రతీ పౌరుడికి భారత రాజ్యాంగ గ్రంథాన్ని ఉచితంగా అందించాలని డీఎస్పీ (ధర్మ సమాజ పార్టీ) ప్రచార కమిటీ సభ్యుడు లింగాల సురేష్ డిమాండ్ చేశారు. బెజ్జంకి తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ సుజాతకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఆయనతో కట్ల మహేందర్, రాజు, శంకర్ ఉన్నారు.

◆ నేడు అంతక్కపేటలో..

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని అంతక్కపేటలో మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి చేపట్టిన 'పల్లె పల్లెకు ప్రవీణన్న గడప గడపకు కాంగ్రెస్' కార్యక్రమం నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జంగపల్లి అయిలయ్య తెలిపారు. కార్యకర్తలు, అభిమానులు, రైతులు, యువత పాల్గొనాలని కోరారు.

◆ రైతు సంఘం డైరెక్టర్ల ఎంపిక

చిన్నకోడూరు(సిద్దిపేట): మండలంలోని చౌడారం రైతు ఉత్పత్తిదారుల సంఘం సమావేశం శనివారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు అబ్బిరెడ్డి సంఘం ఆధ్వర్యంలో అన్నాడి నాగిరెడ్డి, గొట్టిపర్తి ఎల్లాగౌడ్ డైరెక్టర్‌లుగా నియమించారు. రైతులు సంఘటితంగా ఉంటేనే న్యాయం జరుగుతుందని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అనిత, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

◆ ఆన్‌లైన్ క్విజ్ పోటీలు

కోహెడ(హుస్నాబాద్): కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జూన్ 18న ఆన్‌లైన్ క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దూలం శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 6 వరకు పోటీ ఉంటుందని, 18 నుంచి 35 ఏళ్ల లోపు వారు పాల్గొన్నాలన్నారు. ఆసక్తి ఉన్నవారు 76618 99899 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి పేరు నమోదు చేసుకోవాలన్నారు.

◆ సిద్దిపేట కవికి జాతీయస్థాయి బహుమతి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా బెంగుళూరు సీపీ బ్రౌన్‌సేవా సమితి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జీవిత చరిత్రపై పోటీల నిర్వహించారు. పోటీల్లో సిద్దిపేట చెందిన అవధాని బండకాడి అంజయ్యగౌడ్ శతక పద్య రచనకు గాను రూ.3వేల నగదు బహుమతికి పొందారు.

◆ నియామకాలు

బెజ్జంకి(సిద్దిపేట): మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ముత్తన్నపేటకు చెందిన మచ్చ కుమార్, ఉపాధ్యక్షులుగా బేగంపేటకు చెందిన అన్నాజి వెంకటేశంను నియమిస్తున్నట్లు ఆ సంఘం మండల అధ్యక్షుడు మాంకాలి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు కవ్వంపెల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు నియామకం చేపట్టినట్లు తెలిపారు.

నెహ్రూ సేవలు చిరస్మరణీయం



నెహ్రూ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



చేర్యాల: నెహ్రూ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న నాయకులు

హుస్నాబాద్: ప్రధానిగా జవహర్ లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని టీపీసీసీ సభ్యుడు కేడం లింగమూర్తి అన్నారు. పట్టణంలోని నెహ్రూ చౌరస్తాలో శనివారం నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశం కోసం ఆస్తులు దారబోశారని, ఆయన ఆశయ సాధనకు యువత కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంక చందు, కౌన్సిలర్లు వల్లపు రాజు, సరోజన, నాయకులు మర్యాల రాజిరెడ్డి, హుస్సేన్, మైదంశెట్టి వీరన్న, వెన్న రాజు, పచ్చిమట్ల రాధా తదితరులు పాల్గొన్నారు.

చేర్యాల(సిద్దిపేట): మాజీ ప్రదాని జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు ఆధ్వర్యంలో నెహ్రూ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ముత్యాల తార, నాయకులు యాదగిరి, శ్రీనివాస్‌గౌడ్, రమేష్, మదుసూదన్, శ్రీనివాస్, మౌళి, దుర్గయ్య, కృష్ణ, యాదగిరి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

వేసవి దుక్కులతో అధిక దిగుబడి

చేర్యాల(సిద్దిపేట): వేసవి దుక్కులతో నేలలో సారం సమృద్ధిగా వచ్చి పంట దిగుబడి పెరుగుతుందని ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ జె.విజయ్, సి.హెచ్.పల్లవి అన్నారు. ముస్త్యాల రైతువేదికలో శనివారం రైతులకు అవగాహన కల్పించారు. వేసవి దుక్కులతో నేలలో గట్టిపొరలు విడిపోయి నేల గుల్లబారుతుందని, తద్వారా నీటిని పీల్చుకునే శక్తి పెరిగి, తేమ శాతం పెరుగుతుందన్నారు. భూమి లోపల కలుపు మొక్కలను వేర్లతో సహా పెకిలించి వేయడం వల్ల గరిక, తుంగ వంటివి నశించి చీడపీడల ఉధృతి తగ్గుతుందని వివరించారు. వర్షపు నీరు వృథాకాకుండా భూమిలోకి ఇంకుతుందని, నేల కోత నివారణకు తోడ్పడుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఖమర్ సుల్తానా అతార్, రైతు బంధు సమితి కోఆర్డినేటర్ నాగేశ్వర్, ఏడీఏ రాధిక, ఏఓ అఫ్రోజ్, ఏఈఓ సారిక, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏడీఏ రాధిక

ఆయిల్‌పామ్‌తో దీర్ఘకాలిక లాభాలు



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారి రవళి

హుస్నాబాద్‌రూరల్: రైతులు దీర్ఘకాలిక ఆదాయం కోసం ఆయిల్‌పామ్‌ను సాగు చేయాలని ఉద్యానవనశాఖ అధికారి రవళి తెలిపారు. శనివారం వంగరామయ్యపల్లిలో రైతులకు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించారు. మూడేళ్లు కష్టపడితే 30 ఏళ్లు లాభాలు ఆర్జించవచ్చని అన్నారు. మూడేళ్లగాను ప్రభుత్వం రూ.41,325ల సబ్సిడీతో పాటు, బిందు సేద్య పరికరాలను 90శాతం సబ్సిడీపై అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన రైతులు దరఖాస్తు చేసుకుంటే మొక్కలను సరఫరా చేస్తామని తెలిపారు.

అథ్లెటిక్స్‌లో సిద్దిపేట వాసుల ప్రతిభ

సిద్దిపేటఎడ్యుకేషన్: ఇటీవల ఖమ్మంలో జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో సిద్దిపేట జిల్లా క్రీడాకారులు నాలుగు పతకాలు సాధించారు. 10వేల మీటర్ల పరుగులో కళ్యాణి వెండి పతకం, అభిషేక్ కాంస్యం, 1500ల మీటర్ల పరుగులో కల్పన కాంస్యం, హైజంప్‌లో అశ్విని కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధానకార్యదర్శి వెంకటస్వామిగౌడ్, అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్, స్పోర్ట్స్ క్లబ్ కన్వీనర్ పాల సాయిరామ్, డీవైఎస్ఓ నాగేందర్, ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ రామేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులు, రవీందర్‌రెడ్డి, ఉప్పలయ్య, ప్రేమ్‌నారాయణ తదితరులు క్రీడాకారులను అభినందించారు.



కళ్యాణి



కల్పన



అభిషేక్



అశ్విని

మోదీ పాలనపై ప్రచారం చేయాలి



అక్కన్నపేట: మాట్లాడుతున్న సురేందర్‌రెడ్డి

అక్కన్నపేట(హుస్నాబాద్): ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తొమ్మిదేళ్ల పాలనలో సంక్షేమ పథకాలపై ఇంటింటా ప్రచారం చేయాలని బీజేపీ నియోజకవర్గ నేతలు జన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, బొమ్మా శ్రీరాం చక్రవర్తి పిలుపునిచ్చారు. శనివారం అక్కన్నపేటలో బీజేపీ మండలాధ్యక్షుడు గొల్లపెల్లి వీరాచారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మే 30 నుంచి జూన్ 30వ వరకు నిర్వహించనున్న మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు నూనావత్ మోహన్‌నాయక్, జిల్లా అధికార ప్రతినిధి రామంచ మహేందర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి భూక్య సుధాకర్, ఉపాధ్యక్షుడు మడక రవికుమార్, నాయకులు చెరుకు సంపత్, గణేష్ పాల్గొన్నారు.

యువతను మోసం చేస్తున్న బీఆర్‌ఎస్

గజ్వేల్‌రూరల్: ఉద్యోగాలు ఇవ్వకుండా బీఆర్‌ఎస్ ప్రభుత్వం యువతను మోసం చేస్తోందని బీజేవైఎం గజ్వేల్ అసెంబ్లీ కన్వీనర్ మన్నె శేఖర్ ఆరోపించారు. గజ్వేల్ మండలం కొల్గూరులో శనివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. నోటిఫికేషన్ల పేరుతో కాలం వెళ్లదీస్తున్నారని మండిపడ్డారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి అనిల్, నాయకులు వెంకట్, భరత్, సంతు, రాకేష్, రాజు, అక్షిత్, చింటు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

ములుగు(గజ్వేల్): బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని జిల్లా కార్యదర్శి కుడిక్యాల రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు నలగామ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ములుగులో శనివారం మండల అధ్యక్షుడు రమేష్ అధ్యక్షతన నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కిసాన్‌మోర్చా జిల్లా కార్యదర్శి మన్నె శ్రీనివాస్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శులు యాదగిరి, అచ్చితరావు, నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రారంభించాలి

మద్దూరు(హుస్నాబాద్): రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించాలని జనగామ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజేష్ రాథోడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతకర్త అయిన సావర్కర్ జన్మదినం రోజు పార్లమెంట్ ప్రారంభోత్సవం చేయడం సరికాదని, దేశప్రజల సొత్తైన ఈ భవనాన్ని అన్ని రాజకీయ పార్టీల అభీష్టం మేరకు నిర్వహించాలని కోరారు.